క్లుప్తంగా

పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పామర్రు: సాధారణ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల సంఘం కల్పించిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్యోగులకు సూచించారు. పామర్రు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను శనివారం కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన ఓపీఓలకు, 6న తేదీ పోలీస్ సిబ్బంది, ఎసెన్షియల్‌సర్వీసెస్, డ్రైవర్లు, వీడియోగ్రాఫర్లు తదితరు లకు అన్ని అసెంబ్లీ హెడ్ క్వార్టర్స్‌లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

గుడివాడ టౌన్: రానున్న ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శనివారం ప్రశాంతంగా జరిగింది. స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల అధికారి ఆర్డీఓ పి. పద్మావతి ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ కొనసాగింది. మొత్తం 521 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవల్సి ఉండగా 471 మంది ఓటు వేసినట్లు ఆమె తెలిపారు. ఏవైనా కారణాల చేత శనివారం ఓటింగ్‌లో పాల్గొనలేని ఉద్యోగులు ఈ నెల 6, 7 తేదీల్లో స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు.

పోస్టల్ బ్యాలెట్‌లో 92 శాతం పోలింగ్ నమోదు

పామర్రు: కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలో శనివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో 92 శాతం ఓట్లు పోల్ అయినట్లు ఎన్నికల అధికారి బి.శ్రీదేవి పేర్కొన్నారు. స్థానిక ఎస్‌కేఆర్‌ఆర్ హైస్కూల్లో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో మొత్తం 266 మంది ఓటర్లు ఉండగా 246 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారన్నారు.

కైకలూరులో..

కైకలూరు: నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వినియోగం శనివారం ప్రారంభమైంది. కైకలూరు పాత తహసీల్దారు కార్యాలయంలో ఓటు వినియోగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో మొత్తం 1,581 మంది ఉద్యోగులు ఉండగా, వీరిలో తొలిరోజు 523 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. ఆదివారం సాయంత్రంతో పోస్టల్ ఓట్లు వినియోగం ముగియనుంది.

హోమ్ ఓటింగ్ కార్యక్రమం పూర్తి

మొవ్వ: హోమ్ ఓటింగ్ పోలింగ్ అధికారి కేపీ సీడీ రాజు, మైక్రో అబ్జర్వర్ పరశురామయ్య పర్యవేక్షణలో శుక్రవారం ప్రారంభమైన హోమ్ ఓటింగ్ శనివారంతో ముగిసింది. మొవ్వలో 18, పెడసనగల్లులో 7, కూచిపూడిలో 4, చినముత్తేవి, మంత్రిపాలెంలో ముగ్గురు చొప్పున, పెదపూడి, కాజ, అవురుపూడి, కోసూరు గ్రామాల్లో ఇద్దరు చొప్పున, గూడపాడు, అయ్యంకి, పద్దారాయుడుతోట, భట్లపెనుమర్రు గ్రామాల్లో ఒక్కొక్కరు చొప్పున హోమ్ ఓటింగ్ ప్రక్రియను వినియోగించుకున్నారు.

జగన్‌కు మద్దతుగా ముస్లిం యువత ప్రచారం

కైకలూరు: ముస్లింల సంక్షేమానికి కృషి చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుంటామని ముస్లిం యువత, మహిళలు ముక్తకంఠంతో తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కైకలూరు 12, 13 వార్డులలో వారు శనివారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను ఫ్యాన్ గుర్తుకే ఓట్లేసి గెలిపించుకోవాలని కోరారు. వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ రఫీ, వార్డు సభ్యుడు గాలిబ్ బాబు, ముస్లిం నాయకులు కలిదిండి రెహ్మాన్, అబ్దుల్ అలీమ్, అబ్దుల్ కమల్ నాజల్, ఎస్‌డీ బాషా, ఆసనీఖాన్, మహమ్మద్ కరీముల్లా, అమీర్, జుబీర్ పాల్గొన్నారు.

జగన్‌తోనే పేదల జీవితాల్లో వెలుగు

కలిదిండి: పేదల జీవితాల్లో వెలుగు కోసం వైఎస్ జగన్‌ను సీఎంగా మళ్లీ గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని వైఎస్సార్‌ సీపీ ఉభయ గోదావరి జిల్లాల ఎన్నికల సమన్వయకర్త బీవీ రావు కోరారు. కోరుకొల్లు గ్రామంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏ ముఖ్యమంత్రీ అమలు చేయని పథకాలను కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులకు అందించిన ఏకైక సీఎం జగనన్నే అని వివరించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కారుమూరి సునీల్ యాదవ్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరుకుల్లు ప్రజలను బీవీ రావు అభ్యర్థించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, చన్నంశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్ కోసం వైఎస్సార్ సీపీకే ఓటు

ఎమ్మెల్యే కొడాలి నాని



ఎన్నికల ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న కొడాలి నాని

నందివాడ: పేదల బంగారు భవిష్యత్ కోసం వైఎస్సార్ సీపీకి ప్రజలు ఓటు వేయాలని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) కోరారు. మండలంలోని దండిగానపూడి, అనమనపూడి, గొంగళ్లమూడి, గండేపూడి, పొనుకుమాడు, తమిరిశ గ్రామాల్లో కొడాలి నాని నిర్వహించే ప్రచారం శనివారంతో 38వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండలను సైతం లెక్క చేయకుండా ప్రచారంలో తనపై ఆప్యాయత, అనురాగాలు చూపిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరూ సీఎం జగన్ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. సీఎం జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబుకు వేస్తే పథకాలు ముగిసిపోతాయన్నారు. పెన్షన్ల మీద చంద్రబాబు బృందం గురి పెట్టిందని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పెన్షన్ ఇంటికి వెళ్లి అందజేస్తుంటే అది చూసి ఓర్వలేని చంద్రబాబు అండ్ కో వారిని తీవ్ర ఇబ్బందులు గురి చేయడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో వారే చంద్రబాబుకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రజలందరూ మరోసారి వైఎస్సార్ సీపీకి అండగా నిలబడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ సభ్యురాలు కందుల నాగదుర్గాకుమారి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, నాయకులు నగుళ్ల సత్యనారాయణ, కొండపల్లి కుమార్‌రెడ్డి, రంగారెడ్డి, రామ్మోహనరెడ్డి, జ్యోష్నదేవి, వాసు, జాజ్జి, బాబు, జి.వెంకటరెడ్డి, అరుణకుమారి, ఏడుకొండలు, జయరాజు, పాండురంగారావు, సాలోమాను, కందుల నాగరాజు, తోట నాగరాజు, నవరత్నరాజు, చంద్రశేఖర్, నాగూర్, కల్యాణ్, రాజేష్, శివ, దేవరాజు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే మళ్లీ రావాలి

ముదినేపల్లి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే తిరిగి సీఎం కావాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ పేర్కొన్నారు. మండలంలోని కాకరవాడలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్ విజయం కోసం శనివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు సునీత, రాధా, నాయకులు ఏసుబాబు, గొంతుపుడి వెంకటరమణ, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.



కాకరవాడలో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి

వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే గెలిపించండి

ముదినేపల్లి రూరల్ : ఈ నెల 13న నిర్వహించే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ప్రజలను కోరారు. మండలంలోని వడాలిలో సర్పంచ్ మరీదు దుర్గశ్రీ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. నవరత్నాల పేరుతో ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ ఫలాలను అందించడంతో పేదల కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డాయని నాయకులు తెలిపారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మరీదు హనుమంతు, రాధా, పలువురు నేతలు పాల్గొన్నారు. ప్రచారం సందర్భంగా అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) వెంటనే కోలుకోవాలని పార్టీ నాయకులు స్థానిక కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు చేశారు.

పెరికెగూడెంలో..

మండవల్లి: ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి, వారి ఆర్థికాభివృద్ధికి నవరత్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ప్రజలంతా ఆశీర్వదించాలని సర్పంచ్ పెరుమాళ్ల పద్మ, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ కోరారు. మండలంలోని పెరికెగూడెంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)లను భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకుడు సత్యనారాయణ, ఎంపీటీసీ మాజీ సభ్యులు వెంకటేశ్వరరెడ్డి, కొండారెడ్డి, వెంకన్న, హరికృష్ణ పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, దూలం నాగేశ్వరరావుకు పట్టం కట్టాలని డీఎన్నార్ పెద్ద కోడలు దూలం అనుపమ కోరారు. మండలలోని గన్నవరంలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మజ్జిగ పంపిణీ

గుడివాడ టౌన్: స్థానిక ఏలూరు రోడ్‌లోని లక్ష్మీసాయి హోమియో క్లినిక్, హోమియో స్టోర్స్ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. వాతావరణంలో వస్తున్న మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రజా సంక్షేమం కోసం ఈ మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు డాక్టర్ లక్ష్మీ రెడ్డి తెలిపారు. వల్లభనేని శ్రీనివాస్, కేశవ రావు, పవన్, వి. శ్రీనివాస్, సాయి పాల్గొన్నారు

కార్నియాల సేకరణ

గుడివాడ టౌన్: నేత్రదానం వలన మనిషి మరణించినా లోకాన్ని చూడవచ్చునని కొనకళ్ల సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ల సీతయ్య అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన బాలనాగు మాణిక్యాలరావు కార్నియాలు (ఐబాల్స్) ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సేకరించినట్లు తెలిపారు. సేకరించిన ఐబాల్స్‌ను విజయవాడ అగర్వాల్ కంటి ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేయండి



నెమ్మలూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సతీమణి హేమలీనా

నెమ్మలూరు(పామర్రు): రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సతీమణి హేమలీనా పేర్కొన్నారు. మండలంలోని నెమ్మలూరులో శనివారం స్థానిక పార్టీ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పామర్రు జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపరాణి, ఎంపీటీసీ సభ్యురాలు రత్నకుమారి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి కంచుకోట పామర్రు

పమిడిముక్కల: వైఎస్సార్ సీపీకి పామర్రు కంచుకోటని, రానున్న ఎన్నికల్లో మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి అనిత కోరారు. మండలంలోని లంకపల్లిలో శనివారం సర్పంచ్ వేమూరి రత్నకుమారి, ఎంపీటీసీ మీర్జా సజ్జాద్ అలీ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొడాలి రాంబాబుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, నాయకులు గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు, స్వరూపరావు, కృపారావు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలు నమ్మరు

పామర్రు: చంద్రబాబు మాయ మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, రానున్న ఎన్నికల్లో సంక్షేమపాలన అందించిన జగనన్నకే మద్దతు తెలుపుతామని పేర్కొంటున్నారని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరుడు కైలే జగదీష్ సతీమణి అమృత అన్నారు. పామర్రులోని ఆర్‌హెచ్ నగర్, యాదవాపురం తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌రావు, పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించేలా ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లను వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వరమ్మ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పెత్తందారులకు, పేదలకు మధ్య ఈ ఎన్నికలు

గుడివాడ టౌన్: ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికలు పెత్తందారులకు, పేదలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఒక సామాజిక వర్గం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని టార్గెట్‌గా చేసి ఈ ఎన్నికలు నడుపుతున్నారన్నారు. డబ్బు వెదజల్లి ఓట్లు కొనాలనేది ఈ పెత్తందార్ల అహంకారం అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించేందుకు వారు చేయని ప్రయత్నం లేదన్నారు. తెలంగాణాలో ఉంటున్న ఆంధ్రా ఓటర్లను వివిధ ప్రాంతాలకు చేర్చేందుకు ఒక్క హైదరాబాద్ నుంచి 1500 బస్సులు ఏర్పాటు చేశారంటే వారు ఏ రీతిగా జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించడానికి కృషి చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. కోట్ల రూపాయలతో రాజకీయాలు చెయ్యాలనుకోవడం పొరపాటన్నారు. గుడివాడ నియోజకవర్గ ప్రజలు డబ్బుకు అమ్ముడుపోరన్నారు. చంద్రబాబు నాయుడు, నిమ్మగడ్డ రమేష్ చేసిన దుర్మార్గానికి 65 లక్షల మంది పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు పడుతున్న కష్టాలు ప్రజలు గుర్తించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించలేక వారు పన్నిన పన్నాగం వారికే శాపంగా మారిందన్నారు. ఎన్నారై బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఎన్నారై అంటే కేవలం చంద్రబాబు నాయుడు సామాజిక వర్గానికి చెందిన వారే అనే భ్రమలో టీడీపీ నాయకులు ఉన్నారన్నారు. వివిధ దేశాల్లో ఉన్న ఎన్నారైల్లో 10 శాతం వారే ఆ సామాజికవర్గం వారు ఉంటారన్నారు. మిగిలిన 90 శాతం అన్ని సామాజిక వర్గాలు కలిసి ఉంటాయని ఆయన గుర్తుచేశారు. సామాజిక వర్గాలను ప్రామాణికంగా తీసుకుని ఎన్నికలకు దిగితే వైఎస్సార్ సీపీని సొంతం చేసుకున్న వారు రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలు, మెజారిటీ బీసీలు ఉన్నారన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులు 45 శాతం ఓట్లతో వారి ఎన్నికలు ప్రారంభం అయితే చంద్రబాబు నాయుడు నమ్ముకున్న సామాజిక వర్గం కొమ్ముకాస్తున్న టీడీపీ, ఇతర పార్టీ అభ్యర్థులకు 15 శాతం ఓట్లతో ఎంపిక ప్రారంభమవుతుందన్నారు. ఈ రీతిలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ రాష్ట్రంలో 130 నుంచి 140 స్థానాలతో విజయాలు ప్రారంభమవుతాయన్నారు.

వైఎస్సార్ సీపీకి మద్దతుగా నాయీబ్రాహ్మణుల ప్రచారం

తోట్లవల్లూరు: వైఎస్సార్ సీపీ విజయాన్ని కాంక్షిస్తూ నాయీబ్రాహ్మణులు మండలంలోని చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, భద్రిరాజుపాలెం, తోట్లవల్లూరు గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌కు సంబంధించి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పామర్రు మార్కెట్ డైరెక్టర్ ప్రొకెర్ల సాంబశివరావు, సోషల్ మీడియా మండల కోకన్వీనర్ బయవరపు దుర్గాప్రసాద్, నాయకులు ఏసుబాబు, మురళి, సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు అనిల్‌కుమార్ ప్రచారం

మొవ్వ: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదివారం తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు తెలిపారు. ఉదయం ఏడు గంటలకు గూడపాడులో ప్రారంభమయ్యే ఈ ప్రచారం మొవ్వ, మొవ్వపాలెం, వేములమడ, కోసూరు, పెదముత్తేవి, కొండవరం, కాజ గ్రామంతో ముగుస్తుందని పేర్కొన్నారు.

పాములలంక వంతెన నిర్మాణానికి కృషి

పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్



పాములలంకలో ఓటర్లకు అభివాదం చేస్తున్న కైలే అనిల్‌కుమార్

తోట్లవల్లూరు: పాములలంక–తోట్లవల్లూరు మధ్య కృష్ణానదిపై వంతెన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. మండలంలోని పాములలంక, భద్రిరాజుపాలెం, తోట్లవల్లూరు గ్రామాల్లో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారం చేపట్టగానే పాములలంక, భద్రిరాజుపాలెం, తోట్లవల్లూరు గ్రామాల్లో ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించటంతోపాటు పాములలంక వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికలు పూర్తి కాక ముందే అవ్వాతాతలకు పింఛన్ కష్టాలు చూపిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన అధికారంలోకి వస్తే ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటేయటం ద్వారా పామర్రు ఎమ్మెల్యేగా తనను, మచిలీపట్నం ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ రాజేంద్ర, సర్పంచ్‌లు పెనుమత్స రాధిక, శీలం రమేష్, కొక్కిలిగడ్డ హేమలత, పీఏసీఎస్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, హరిప్రసాద్, నాయకులు కోటేశ్వరరావు, రామకృష్ణ, సోలే నాగరాజు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సామాజిక న్యాయం

తోట్లవల్లూరు: అంబేద్కర్ కలలుగన్న సామాజిక న్యాయం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. తోట్లవల్లూరులో పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌తో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, జగనన్న నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

జనరంజక పాలన ముఖ్యమంత్రి జగన్‌కే సాధ్యం



చోరగుడిలో ప్రచారం చేస్తున్న మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావు

పమిడిముక్కల: జనరంజక పాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. మండలంలోని చోరగుడిలో ఎంపీటీసీ సభ్యుడు మర్రి దరుర్గారావుతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీతో పేదలు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం చేయించుకోగలుగుతున్నారని, ఫీజురీయింబర్స్‌మెంట్‌తో పేదల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోగలుగుతున్నారని తెలిపారు. విజన్ ఉన్న నేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి తనను, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు మర్రి బాబూరావు, అమ్మిరెడ్డి శివరామకృష్ణ, మర్రి రాఘవరావు, ప్రవీణ్, అడపా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.